## హఠాత్తుగా పాట ఆపేశాడు తలుపులు....ఎదర పకీరు, దర్జాగా ఏనుగులా వస్తున్నాడు. పొగరుగా వస్తాదులా వస్తున్నాడు. కోపంగా పులిలా వస్తున్నాడు. భయంకరంగా పకీరులా వస్తున్నాడు.

రెండు ఝాముల పొద్దు తిరిగింది. ఊరు ఛంకోయాసంతో మాగన్నుగా వుంది. కోటి కల కోడొకటి మునసబుగారి లోగిలి వీధరుగు మీద స్తంభం చుట్టూ తిరుగుతూ వారు నిశ్శబ్దంగా ఉండనిచ్చుకోదుతోంది. అరుగుపక్క నీడలో మగతగా పడున్న ఊరకుక్క, మీది మీదికి జరిగిపడుతున్న ఎండవేపు చిరాగ్గా చూసి ఇంకొంచెం వారకి జరుగుతుంది. కొత్తమీద పోరికల రోదకి ఛీదరించుకుంది. ఎగుదిగా నాలుగిళ్ళ కొవల తెలికలవారింట గానుగ కిర్రుమని నిరంతరంగా నిశ్శబ్దానికి నేపథ్య గీతం పాడుతోంది. వీధరుగు మీద పడక్కుర్చీలో కూనుపాట్లు పడిన మునసబుగారు వార్తాపత్రికను పడేసి కన్నులరమూసి చింతొలు భూనికేను కురించి తీర్లగా ...చిస్తూ కమ్మగా గుర్రుపెడుతున్నారు.


* * *

చుక్క వొగురుస్తూ తూలిపడబోతూ తట్టుకుంటూ పరిగెడుతోంది! గుర్రుపెడుతున్న మధ్యాహ్నం మీద చుక్క కాలి కడియాలూ గొలుసులూ టక్ టక్ మని కొట్టుకుంటూ ఉండుండి ఘల్లుమంటున్నాయి. నా దేవుడోయ్... అని గొణుక్కుంది చుక్క... నా దేవుడోయ్! నా కొంప దీశావురోయ్. సందేశికి నివ్వెంక చేపురోయ్ నాయనోయ్...అంటోంది. మాటమాటకీ వొగురుస్తోంది. శాస్త్రులవారి వాకిలి ముందర నిలిచిపోతూ జాట్టెగదోసుకునే సరికి చుక్క చేతి గాజులమలారం గలగలమంది. వామనగుంటలాడుకుంటున్న శాస్త్రిగారూ, సీతా 'చుక్కా' అన్నారు. చుక్క పరి తోంది. నాయనోయ్ నా కొంప దీశారోయ్...

కొంపంటుకున్నా యేవిషి చెప్మా అ బామ్మగారు చుక్క పరిగెత్తిన వైపు చూ

* * *

మగతనిద్రలో ఉన్న మునసబుగారు చింతొలు కేసులో తలుపుల్ని రిదీయ తున్నట్టు కలొచ్చింది. వంకోళ్ళ చప్పుడు కూడా వినబడినట్టయి గతుక్కుమని కళ్ళు తెరిచారు. వీధిలో చుక్క పరిగెడుతో మధ్యాహ్నపు నిశ్శబ్దంమీది నిశ్శ మధ్యాహ్నంమీద చుక్క కాళ్ళకడియా గొలుసులూ గల్లు గల్లు మంటున్నా చుక్క...



నమ్మకమైన నంజనగూడు కుటుంబ ఔషధములను వాడుడు.

**నంజనగూడు పండ్లపొడి**

టిన్, ఉష్టు ప్యాకెట్లు.

సకల పండ్లవ్యాధులను అతి మాన్పు

బి.వి.యల్.బి. నంజనగూడు పండ్లపొడి (డబ్బా)

**శ్రీకర కస్తూరి మాత్రలు** — పిల్లలకు, పెద్దలకు శ్రేష్ఠమైన సంజీవి.

**కర్ణ** — (గోరోజన మాత్రలు) పతితపావలకు.

**బాలక్స** — విరేచన మాత్రలు పెద్దలకు పిల్లలకు

**జ్వరగ** — చలి జ్వరములకు.

**కాలరెక్స** — అతిసారము, కలరాకు.

**జనజీవ్** — దేహపుష్టికి, చిత్తకాంతికి

స్వాభావిక, పరిశుద్ధ **యూనికాల్** తేనె

సోలు ఏజంట్లు: యునైటెడ్ కన్సర్న్, 54 బండర్సు వీధి, మద్రాసు-1.

శాఖలు: విజయవాడ, హైదరాబాదు, (స్టాకిస్టులు కావలెను)

సుడిగాలిలా పరిగెడుతోంది. శివాలెత్తినట్టు ఊగిపోతోంది.

ఏవిటే చుక్కా అన్నారు మునసబుగారు

నా యనోయ్ నా కొంప ముంచాడయ్యోయ్. అంది చుక్క అని వెనక్కి తిరక్కుండానే పరుగు సాగించింది కాలవొడ్డు వేపుకి.

సుడిగాలి వెనకాల ఆకలములా వస్తున్నాడు చుక్క తమ్ముడు. చింపిరిజుట్టు, కావ బొజ్జ ఎగరేసుకుంటూ. చిన్న చిన్న అంగలతో అడుగులేస్తూ.

ఈరిగా ఇలా. అను. చుక్క విటిలా పరిగెడు...

పకీర్నొగ్గేశారంటండి పోలీసోళ్లు. ఆడు మూడు గంట్లకొరకు కొచ్చేత్తన్నాడు. తలుపులు మావని సంపేత్తాడంటండి. అని ఏడుస్తూ పరిగెత్తాడు ఈరిగాడు అక్క, చుక్క వెనక. మునసబుగారు పూర్తిగా మేలుకున్నారు. పిల్లాడి మాట పూర్తిగా బుర్రలో నాటుకునే వరకూ ఆయన అయోమయ స్థితిలో పడిపోయారు.

పకీర్నొదలేశారు! ఎలా ఒగ్గేశారు! కేసు పూర్తికొందే ఇది ఎలా జరిగింది? పకీరుగాడు ఊళ్ళో వచ్చిపడితే ఈ సారి ఊరు వల్లకాడవడం ఖాయం. అందరికన్న ముందు తలుపుల్ని కాలికిందేసి నల్లిని నలిపినట్టు నలిపేస్తాడు వాడు. కండ కండలుగా తరిగి కాకులకీ, గద్దలకీ ఎగరేస్తాడు. రెండేళ్ళ క్రితం సంకురాత్రి పండగలికి కోడి పందాల్లో ఓడినందుకు ఉక్రోషం వేసుకొచ్చి చూస్తువుండగానరసయ్యని అట్టే పీకి నులిమి చంపేశాడు. అంతా అట్టే గుడ్లప్పగించి నిలబడిపోయారు. ఒక్కడికీ అదేమనడానికి దమ్ములు చాలకపోయాయి. సాక్ష్యానికి మనుష్యుల్ని పోగేసుకురాబోయేసరికి ప్రాణం పాలొచ్చింది.

పకీరుగాడు పరమ కిరాతకుడు.

బాబోయ్ కొంపలు మునిగిపొయ్యాండి అంటూ వచ్చాడు ముత్యాలు.


పకీర్నొగ్గేశారంటగా. తలుపులెదవ ఒబు కులో వచ్చేట్టున్నాడండి. ఏందారి అన్నాడు.

మునసబుగారు గయ్యిమన్నారు ఒక్కసారి.

ఏవుంది. ఒకటేదారి...అసలాణ్ణి సాక్షి కొళ్ళమన్నదెవడంట. యదవలు. ఒక్కడు ముందర చెప్పినట్టినడు: ఆ మాత్రం మగసిరి ఇంకోడికి లేదనే బయల్దేరాడేం యదవ. ఇప్పుడేడిచేంలాభం అన్నారాయన.

ముత్యాలు మాటాడలేదు. తలొంచుకు నిలబడ్డాడు.


## మీరు తెలుసుకోవటం మంచిది




దాంపత్య సుఖాలు అనుభవించుచు కూడ, అపకారమను మందులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి, ప్రపంచంలో పెద్ద డాక్టర్లు, కనిపెట్టిన, నవీనమైన 21 మార్గాలు 'సంతానము' అనే తెలుగుపుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భం రాకుండాచేసే మార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు, పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చులేకుండా పెంచే మార్గాలు. అవుసరమైనచోట్ల బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి, యం. ఏ. వారు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వ గ్రంథం మీరు చదివి తీరవలసిన పుస్తకం. వెల రూ. 3.50. పోస్టుఖర్చులు ఉచితం. మూర్తి & వినాయకం, 83, పీటర్సురోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాస్తే మీకు కూడ ఒక పుస్తకం వెంటనే వి. పి. పోస్టుద్వారా పంపబడును.

మునసబుగారు కండువా భుజాన వేసుకుని కరణంగారింటికి బయల్దేరారు. నరిసిరెడ్డిని కేకేసుకురా. కరణంగారింటికాడుంటానన్జెప్పు అన్నారు.

అరక్కడే వున్నారండి అన్నాడు ముత్యాలు.

ముత్యాలమ్మ గుడిమలుపులోనే శివాలు వినిపించాయి మునసబుగారికి. ఇంకో అడుగేసేవరకూ గుడిదగ్గర గణాచారి ఉగ్రంగా ఊగిపోతోంది. తలుపులు నేలబారుగా సాగిలబడి దండాలెడుతున్నాడు. చుక్క చతికిలబడి, నెత్తికొట్టుకుంటూ శోకన్నాలెడుతోంది.

తలుపులు పెద్దపెళ్ళాం సావాలు ధైర్యం చిక్కబట్టుకుని గణాచారిని ప్రశ్నడుగుతోంది. మునసబుగారు అగడల్చుకోలేదు కాని, అంతకింతవరకూ గణాచారి గాబోలు బాగుచేస్తున్న కందుల్ని కాకులు దినిపోతుంటే, హుష్ కాకి అన్నాడు.

సాగిలపడున్న తలుపులు తలటు దిప్పి చూసి, బారుమని ఏడుస్తూ మునసబుగారి కాళ్ళు చుట్టేసుకున్నాడు.

నాన్నగారోయ్ నను సంపేత్తాడండోయ్. ఆడొచ్చేత్తన్నాడండోయ్ అని భోరున ఏడవసాగాడు. మావోయ్ అని చుక్క బావురుమంది. గణాచారి ప్రశ్న జెబుతూనే ఉంది...

మునసబుగిరీ కొచ్చాక నాయుడుగారు చాలా చూశాడు ఇలాటి సందర్భాలు. బడితెల్లాటి మొగపీరులు బావురుమని ఏడవటం ఆయన కొత్తగాదు. గాని తలుపులు ఎన్నడూ ఏడవగా ఆయన చూళ్ళేదు. వన్నగా బక్కపలచగా పొట్టిగా ఉన్నా, పదితిసే సత్తా లేకున్నావాడు ఎన్నడూ జంకూ ఝడుపూ ఎరగడు–దేనికైనా ఎగబడే రకం. ఎదురెబ్బ తినక అలా మిడిశిపడుతున్నాడని అనుకుంటూ వచ్చాడు మునసబుగారు. తలుపులలా కంట తడిబెడితే ప్రాణం తేజారిపోయింది మునసబుగారికి. కంఠం బిగించుకుపోయింది. అందుకనే ఆయన మాటాడకుండానే తలూపి కరణంగారింటివేపు బయల్దేరి వెళ్లాడు.

సావిట్లో అంతా సందడిగా ఉంది. కరణంగారూ, వారి పట్నపల్లుడూ, ప్రెసిడెంటు నర్సిరెడ్డి, ఇంకిద్దరు మెంబర్లు, జనాభా లెక్కలు రాసుకోడానికొచ్చిన ఓ దొరటోపీ మనిషీ రెండు భాషల్లో మూకుమ్మడిగా వికటాకీన ఖూనీ కథలూ, ప్రేమ్నరాతో కర్మసిద్ధాంతం, ఆ బాపతు వేదాంతం వాళ్ళ చిన్ననాటి ముచ్చట్లు, నేతిబీరకాయలో నెయ్యుఉండని వైనం, అమెరికాలో గాంగ్‌స్టర్లు ఖూనీలుచేసే శిల్పం (అల్లుగారిది), పకీరుగాడి పట్టుపూర్వాలూ, తలుపులుగాడి రెండో పెళ్ళాం చుక్కకీ మధురశిల్పాలలో అచ్చరలకీ పోట్లొచ్చినట్లు కనబడే పోలికలు (ఎవరో తెలీదు) ఖూనీలు కామాపుజేసేవాళ్ళ కథలూ చెప్పుకుంటూ, పాతాత్తుగా దయచెయ్యండి అన్న ఒకమాటని మాత్రం ఏకగ్రీవంగా అన్నారు.

తరవాత, జరిగిన కథను సమీక్షించి కర్తవ్యం గురించి నిశ్శబ్దం తీవ్రంగా ఉపన్యసించింది.

కరణంగారు గొంతు సవరించుకున్నారు. ప్రెసిడెంటుగారు అనుకరించారు.

అసలువాణ్ణెలా వదిలేశారూ అంట, అన్నారు మునసబుగారు.

మరి. కేసుపూర్తిగాందే అసలూఅన్నారు కరణంగారు.

పారిపోయుండాలఅన్నారు ప్రెసిడెంటుగారు.

ఇంఫాసిబుల్ అన్నాడు దొర టోపీ ఆయన.

కరణంగారి అల్లుడు సాహసించి కలగజేసుకున్నాడు. వై నాట్. అమెరికాలో జైళ్ళలాటి వాటినే తప్పించుకుంటారు. అక్కడ—

ప్రెసిడెంటుగారి చూపు చూసి ఆగిపోయాడు కరణంగారల్లుడు.

నే సెలవు దీసుకొంటానండి అన్నాడు దొరటోపీ ఆయన.

తలుపులుగాడి ప్రాణానికి ముప్పే అన్నాడు ముత్యాలు.

వాడి పెళ్ళాం ఒకటే ఏడుపు పాపం. కట్టుకుని ఆర్నెల్లు కూడా తిరగలేదింకా అన్నాడొడో పెద్ద ఆర్నెల్లుతిరిగితే ఫరవా లేదన్నట్టు.

సార్ జనాభా లెక్కలో జనసంఖ్య ఎంత రాసుకున్నారోగాని, ఒకటి తగ్గించి ఖర్చు రాయొచ్చు అన్నాడు అల్లుడుగారు విట్టీగా అని చుట్టూ చూసి నవ్వబోయి కొయ్యబారి పోయాడు.

బాబూ కాఫీఅయినట్టుంది. ఇంట్లో పిలుస్తున్నట్టున్నారు చూడు అన్నారు కరణంగారు బాధగా.

* * *

ప్రెసిడెంటుగారు జనాభా లెక్కలాయన్తో మాటాడుతూ సాగనంపబోయారు.

మిగతా వాళ్ళు ఆలోచనలో పడిపోయారు. పకీరు మూడుగంటల మెయిలు కారుకి దిగుతాడన్న వార్త అందరికీ తెలుసు. ఏలూరు బెజవాడ కారులా టైము పరిగెడుతోందనీ తెలుసు.


ఐదు నిముషాలయేసరికి చుక్కా, తలుపులూ వచ్చారు.

నాన్నగారోయ్ సాకెం దారి చెప్పండన్నాడు తలుపులు ఏడుస్తూ.

ఏ నాన్నగారూ ఏదారీ చెప్పలేదు.

అసలు నీకెందుకురా గోల, నువ్వెందుకు సాక్ష్యమిచ్చావు పకీరుతో చెలగాటం. వేవితే.

దీర్ఘరోగములకు నమ్మకమైన చికిత్స
యోగ్యతాపత్రములు గలవు.
వివరములకు:
రావూస్ ప్రొడక్ట్స్
గుంటూరు.



# ★ సాక్షి ★

అదీ ఖూనీ కేసులో! మాకేమాత్రం నమ్మలేక నే—అన్నారు కరణంగారు.

సర్లెండి అదంతా ఎందుకిప్పుడు. అది మొఖానలా రాసిపడేసుంది గావాల. కుదురుగా ఇంటికాడ లాగుండగల్డా...అన్నారు మునసబుగారు.

ఊళ్ళో యిందరున్నారు జెమాజెట్టీలాంటివాళ్లు. ఇందరు కలిసి పట్టపగలు ఒక్క పకీరుగాడికి అడ్డపడ్లేరా అనిపించింది ఎవరిమటుకు వాళ్ళకి. ఆ మాటే చుక్క పైకి అనేసింది.

అవున్నాన్నగోరు. ఆడురాగానే బెడిత్తిరగేసీ—అన్నాడు తలుపులు.

ఛప్ నువ్వూరుకో. ఇలాటె దవాలోచన్లు జేసే ఇంతకి దెచ్చుకున్నావు అన్నారు మునసబుగారు.

మునసబుగారి మనసు ఆయనకన్న ముత్యాలుకు బాగా తెలుసు. ఇలాటి సమయాల్లో అతనేటికా తాత్పర్యాలూ భాష్యాలూ చెబుతాడు. ఇపుడూ సమ్మనబంటులాగ ఆ పని చేశాడు. పకీరుది పాముపగ అని చెల్లడంచాడు. పాముతో చెలగాటాలు మంచివి కావన్నాడు. పకీరుగాడు—ఇవాళ నలుగురడుపడితే తగ్గినా ఆనక నలుగురి పనీ విడివిడిగా పడతాడు. పొరుగూరెళ్ళి అక్కడి వాళ్ళని చావదన్ని, చంపి రాగల మొనగాడికి పలుకుబడి ఎంతుండాలీ?...

* * *

మరిపుడేటిచేదారి ఏటిదారీ? అన్నాడు తలుపులు.

దారికేటుంది. ఎవడిదారాడిదే. నన్నడిగితే ఆడలా మెయిలు కొరదిగేతలికి నువ్విట్నుంచిలా పొలాల కడ్డబడి పో. లేదా పడవెక్కి పట్నానికెళ్లిపో. ఆనాక మేవంతా ఆడికి నచ్చచెబుతాం. సల్లబడ్డాక మెల్లంగ రావచ్చు. అన్నాడు ముత్యాలు.

వాడు శాంతించకపోతే అదే పోయని, పట్నంలోనే స్థిరపడిపోవచ్చునని సలహా చెప్పారు కరణంగారు. పట్నంలో లాండ్రీ పెడితే సుభ్భరంగా నెలకొంద రూపాయలు కళ్ళచూసి మారాజులా గుండచ్చునని కూడా ఆశపెట్టారు.

తలుపులికి మనసు కొద్దిగా స్థిమితపడుతోంది. కొంచెం కుడి ఎడమా ఆలోచిస్తున్నాడు. ముత్యాల్లాంటివాళ్ళిద్దరు తన కడాపెడా నిలబడి, కర్నం మున్నబులూ పంచాయతీ ప్రెసిడెంటూ వెనక నిలబడితే చాలు. పకీరుగాడికి దర్జాగా ఎదరపడవచ్చు.

ఏ లేస్ పల్లకుండావు. ఎల్లదల్చుకుంటే చేగీలగెత్తు అన్నాడు ముత్యాలు తమాషాగా చుక్క వంక చూసి నవ్వి. తలుపులు చుక్క వంక చూశాడు. తల కొట్టేసినట్టయింది.

బతికుంటే బలుసాకేరుకు దినొచ్చన్నారు కరణంగారు.

అవును మావా అంది చుక్క కళ్ళు చెంగుతో వొత్తుకుంటూ.

తలుపులు చుట్టుచూసి ఎదవనాయాళ్ళు. యదవకల్లెదవ నోళ్ళు అనుకున్నాడు.

మంత్రాలు సతుకుతున్నావా. పకీరుగాడు జడిసేరకంకొదు అన్నాడు ముత్యాలు.

నువ్వలాగుండేస్' అన్నాడు తలుపులు చిరాగ్గా.

ఓరబ్బో. కోపం వచ్చింది దొరగోరికి—ఆ డొచ్చి మక్కె లిరగదంతే దిక్కెలేదు గాని నేను మాటంటే కుబులెం.

మావా నివ్వలాగూరుకో ఆడితో నీకేటి. నాన్నగారేం జేయమన్నారూ, నివ్వేటి సెయ్యాలా అచ్చాడు ముంగలఅంది చుక్క.

కరణంగారు మునసబుగారు 'ఒక్కమారే బరువుగా నిట్టూర్చారు. అనింది కేముంది గనక. పకీరు పరమదుర్మార్గుడు. అన్నిటికీ తెగించినవాడు. వాడికి అడ్డపడిందికి ఆలుబిడ్డలున్నవాడెవడూ ముందుకురాడు. అంచేత తలుపులు, ప్రాణాలమీద ఆశవుంటే తక్షణం వెళ్ళిపోడం మంచిదని వారభిప్రాయపడ్డారు.

తలుపులు మరోసారి ఆలోచించుకున్నా ఊరొదిలి పోబుద్ధికాలేదు. ప్రాణభయం ఎంత పీకుతున్నా కొంపా గోడూ వగులుకుని పారిపోడం వాడికి అవమానంగా తోచింది. పకీరుగాడు తల్చుకుంటే ఎక్కడున్నా తరుముకురాగలడు. తప్పకుండా తల్చుకుంటాడుకూడా.

నా బాబు, నాబాబు బాబు ఈడనే పుట్టి ఈణ్ణే మట్టిలో గలిశారు. నేనెందుకు పోవాల నేనేం కూనీజేశానా అన్నాడు.

కరణంగారు నవ్వారు. ఇదెప్పట్నుంచి రోయ్ దేశభక్తి. ప్రాణమ్మీదికి ముంచుకొస్తూవుంటే ఈ వేదాంతం ఏమిటి. నీ బాబూ ఆడిబాబూ ఖూనీకేసుల్లో సాక్షిచ్చి పీకలమీదికి—

ఎవరదీ అన్నారు మునసబుగారు వాకిట్లోకొచ్చిన మనిషిని చూసి.

నేనండి ఎర్రెంకన్నని. తలుపులుగాడింకా ఈణ్ణే ఉన్నాడాండీ, అయిబాబో! పకీర్నొగ్గేశారండి. ఆడొచ్చి సంపేత్తాడండియ్యాల...ఊరంతా:

అదేనోయ్. పారిపొమ్మంటే—అవును గాని నికెవరు జెప్తారిది. వదల్డం నిజమేనా అని.

ఎవరేటండి దాన్నడగండి. ఆ చుక్కకే తెల్సు. ఇందాక పన్నెండుగంట్లకొరుకి డైవోరు రెడ్నాయుడే సెప్పాడంటండి.


## ఆంధ్రప్రదేశ్‌లో—

కృష్ణా బ్యారేజి, తుంగభద్ర ఎడ
కాలువ, ఎగువ పెన్నా ప్రాజెక్టు
రాంపేరు స్కీము, రాళ్ళపాడు ప్రాజె
వంటి ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణ
పూర్తి అయింది. వాటివల్ల కొత్త
అనేక ప్రాంతాలు ప్రయోజనం పొం
తున్నవి...

ప్రతి యేటా కొత్తగా నాలు
వందల గ్రామాలకు విద్యుద్దీపాలు పె
బడుతున్నాయి...

నేలబొగ్గు ఉత్పత్తి 1956 లో 1
లక్షల టన్నులు కాగా ఇప్పుడు 2
లక్షల టన్నులు దాటిపోయింది...

రాష్ట్రంలో కొత్తగా నాలు
వైద్య కళాశాలలు, రెండు ఇంజనీరిం
కళాశాలలు, అనేక సాంకేతిక విద్యా
సంస్థలు స్థాపించబడ్డవి...

సామాజికాభివృద్ధి ఉద్యమం మా
మూల గ్రామాలకుకూడా విస్తరించి ది
దినాభివృద్ధి గాంచుతూ దేశవిదేశ ప్రవ
ఖుల ప్రశంసలను పొందుతూవుంది...

## "ఆంధ్రప్రదేశ్" పత్రికలో—

ఈ సర్వతోముఖాభివృద్ధి కార్య
క్రమం విశేషాలను సమగ్ర వ్యాసా
ద్వారా, ఛాయాచిత్రాలద్వారా ఎప్ప
టికప్పుడు తెలుసుకోవచ్చు. ఈ మా
పత్రిక విడిప్రతి వెల 18 నయాపైసాలు
సంవత్సర చందా 2 రూ.ల 16 నయ
పైసాలు. పత్రిక ప్రతులను ఏజెంట్లవ
నుంచి గాని, లేదా ఆంధ్రప్రదేశ్
ప్రభుత్వ సమాచార పౌరసంబంధాలశా
డైరెక్టరు కార్యాలయం, హైదరా
బాదునుంచి గాని పొందవచ్చును...

ఆంధ్రప్రదేశ్ పత్రికలో ప్రచు
రార్థమై సాహిత్య, సాంస్కృతిక
చారిత్రిక, అభివృద్ధి విషయాలనుగూర్చి
రచయితలు వ్యాసములను, కవితలను
కథానికలను, నాటికలను, తదితర రచ
లను పంపవచ్చు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమా
చార పౌరసంబంధములశాఖ,
హైదరాబాదు.

**అధైర్యపడవద్దు**

...స్త్రీయమైన, నిజమైన SEX—
...VICE పొందవచ్చును. మీకు
...ఉన్న లక్షణములు వ్రాయుచూ,
...కా వివరాలకు కవరు పంపేది.
...ర్ రత్నంసన్స్, (Estd 1904)
...పేటబిల్డింగ్స్, అజంపూరాచూరైట్
హైద్రాబాద్ (దక్కన్).2.AP.

వందిత
డి. గోపాలాచార్యులవారి
**అరుణ**
స్త్రీల టానిక్
ఆయుర్వేదాశ్రమం (ప్రైవేటు) లిమిటెడ్
మద్రాసు.

పెప్స్
ప్రపంచ లోక ప్రసిద్ధమైన
గొంతు



మరియు
గుండె
బిళ్లలతో
రొమ్ము పడిశెము
త్వరితంగా నివారించబడివది
గొంతు నొప్పి, రొమ్ము పడిశెము దగ్గులు, జలుబులు, గొంతు మరియు గుండె బిళ్లలకు పెప్స్‌తో త్వరితంగా నివారణ యగును. పెప్స్‌ను చప్పరించి, నొప్పిని నివారించి శ్రమంతా నివారించే దర్శను జరుపుకట్ట... అందరికీ తెలుసు పెప్స్ అవసరము అనుభవించండి.



పెప్స్
గొంతు మరియు
గుండె బిళ్లలు
మందుల వ్యాపారు
లందరి వద్దనూ
దొరకును
...డి. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
FPY-56-TEL
...ల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ,
..., సైనప్పనాయక్ వీధి, మద్రాసు-8.

# ★ సాక్షి ★

అదే మేం భూరోదిలి పొమ్మంటున్నాం. వాడు కాంతించాకా—

ఇంకేడికి పోతాడండి. కబురప్పటికే అందరికీ తెల్సిపోయింది. ఆడి మనుసులు ఈడు భూరోదిలిపోకుండా కొలకకొడ తోపుకొడ వుంటినకొడా కాపేశారంటండి. ఆడు మూడుగంటల కొరుకోచే త్తున్నాడంట.

నాయనోయ్ అంటూ చుక్క ఏడుపు లంకించుకుంది. చూస్తూండగానే తిలుపులికి ముచ్చెమటలు పోసేశాయి. గజగజ వణికి పోయాడు. రెండు చేతుల్తో తలపట్టుకు కూలబడిపోయాడు. కళ్ళు తిరిగిపోయాయి.

"నాతల్లి ముత్తేలమ్మో" అంటూ చుక్క వొళ్ళోకి ఒరిగిపోయాడు.

* * *

అయితే ఏం చేదాం అన్నారు కరణం గారు.

మునసబు గారు మాట్లాడలేదు.

చేసేదేముంది, ఎవడి ఖర్మ కెవరు కర్తలు. అటుకోరటు వాళ్లలా మంచీచెడా లేకుండా ఖూనీకోర్లని దేశంమీద కొదిలేస్తుంటే చేసేదేవుంది అన్నారాయనే మళ్ళీ.

మునసబుగారు గొంతు సవరించుకొన్నారు. చిన్నా పెద్దా మనమంతా కల్సి ఆడూళ్ళో దిగ్గానే అడ్డంపడితే...అన్నారు.

కరణంగారు తల తాటించారు. మీరేమన్నా అనుకోండన్నగారూ, నాకా సాహసంలేదు. కొంపగుంప నాశనం చేసుకోదల్సే తప్ప—

మునసబుగారు ముత్యాలుకేసి చూశారు.

అవును బాబూ. ఆడిది పొంపగ. తెగించినోడు. ఆడేదో ఆగాయత్తెం శేశాక ఆణ్ణి మళ్లా జైల్లోయేసేం, సంపేం లాబం. ఈ యెదవ సేసిన తప్పుకి మనవా కొసుకోటం. నుకొద్దు బాబూ, అసలాడి సేతికింద మణాసు లెలా లెలాటో మీకు తెల్దు. నత్తాబాబూ వసుంది. అంటూ ముత్యాలు విసవిస నడిచి వెళ్ళిపోయాడు.

నత్తాను బాబో దండాలు అంటూ వెంకన్న కూడా వెళ్ళిపోయాడు.

దారుణం. ఇది ఊరో అడవో నాకు తెలీటంలేదు. ఇందరం ఉండి ఒక్కడి ప్రాణానికి అడ్డుపళ్ళేకున్నాం. అన్నారు మునసబుగారు లేస్తూ.

ఏం చేస్తాం......పోనీ పోలీసు టాణాకి కబురంపండి మనిషినిచ్చి...నస్తా. అలుదూ అమ్మాయి సినిమా కోయ్ అని గోలబెడుతున్నారు. మాయాబజారుట ... మీరూ వస్తారా అన్నారు కరణంగారు.

రాను అంటూ వెళిపోయారు మునసబుగారు. సందు మలుపు దిగాక కండువతో కళ్ళొత్తుకుని ఇల్లు చేరి పడుక్కుర్చీలో కూలబడ్డారు.

కరణంగారు, చుక్కకి ధైర్యం చెప్పారు. తిలుపులికి స్పృహే వున్నట్టు లేదు.

రాగానే మీసవుతులిద్దరూ వాడికాళ్ళమీద పడండి. అంతకన్నమార్గంతో చల్లేదు అన్నారాయన.

* * *

చుక్క, తిలుపుల్ని లేవదీసి మెమ్మదిగా ఇంటికి బయల్దేరింది. కొత్తిన ఎండ పేలిపోతోంది. కష్టకాలంలో దురదృష్టంలా వడగాడుపు బలంగా దెబ్బమీద దెబ్బ కొడుతోంది.

తిలుపులికి ఒళ్ళు మసిలిపోతోంది. కళ్ళు మూసుకునే చుక్క నానుకు నడుస్తున్నాడు చుక్కకి పెదిమలు తడారిపోయాయి. గొంతు మండిపోయింది. అమ్మవారి గుడి దగ్గర ఆగి, గండం గడిచి తెల్లారితే ఉపారాలెత్తుతాను తల్లీ పెట సేయిత్తానమ్మా అని దండం పెట్టుకుంది.

* * *

ఇల్లు చేరి గుమ్మంలో అడుగుపెడుతూండగా, ఆశ తొడిగింది కరణంగారి కమీజంటగాదూ. ఎందుకన్న మంచిది ఇప్పించేసేయ్ అని చెప్పి వెళ్ళిపోయాడు కరణంగారింటి పాలేరు.

ఘూఅని ఉమ్మేసింది చుక్క. లోపల సవితి చామాలు పడుకుని ఉంది. అంపకం పాలతో జ్వరం వచ్చేసింది పావాలుకు. కలవరింతలు, కేకలు. చుక్కకి దుఃఖం పొంగి వచ్చేసింది. తిలుపుల్ని మంచాన పడుకోబెట్టి దుప్పటి కప్పింది. పావాలు కణతలంటి చూసింది.

నా కొంప ముంచావే నాయనో అంటూ గొల్లుమంది పావాలు. ఏ సేత్తాం. అన్నిటికా పల్లనల్లుండాది. ఈ గండం గడిత్తే కే పుపారాలెత్తించి పెట్టనేద్దాం. నువ్వుకూడా మొక్కుకో అంది చుక్క.

మల్లిద్దర వెంగుకులే అంది పావాలు.

నీజిమ్మడ బుద్ధిపోనిచ్చుకున్నావు కాగు అంది చుక్క.

* * *

తిలుపులికి గంజినీళ్ళుపోసి, గుడిసెవతలి కొచ్చింది చుక్క.

మూడు గంటల కొరొచ్చుండాలి. అదే పాటికి దిగుండాలి. నా తల్లో! నివ్వే దిక్కు అనుకుంటూ నించుంది.

పకీరొస్తే ఎందుకేనా వుంటుందని రెండు బడితెలూ ఓ పెద్దగడా రెండు కొరకంచులూ తీసి ఓపక్కన అట్టే పెట్టింది.

చుక్క తమ్ముడు పరుగున వచ్చి అక్కా అక్కా కొరొచ్చేసింది గాని ఆడురావేదు.

నాను చూశా నాను చూశా. కళ్ళు బడ్డీ రంగన్న కొట్కాడా ఒకటే ఆచ్చిరం! పకీరు గాడు రాలేదని అన్నాడు.

చుక్క ఒక్క ఉదుటున లోపలికెళ్ళింది. ఆడురాలేదు మావో. ఆడురాలేదు. అంతా అబద్దం. అంటూ తిలుపుల్ని కౌగలించుకుంది.

తిలుపులు, మెల్లిగా కళ్ళు తెరిచి ఆ! అన్నాడు.

గంటం గడిచింది మావా ఆడు రాలేదు. మద్దిపేళ డైవోరు పరాసికం ఆడుండాల యదవసచ్చినోడు మల్లీ పాల్రానీ సెప్తా. అంది.

తిలుపులు అమాంతం చుక్కని గాఢంగా కౌగలించుకున్నాడు. తిలుపులు కళ్ళంట జొటజొట కన్నీళ్లు కారాయి. జ్వరం దిగిపోయింది.

ఎందుకన్న మంచిది గాని, మావా, ఇప్పుడే నావకెల్లి, పట్నంలో పోలీసోళ్ళకి సెప్పరాదా సింతాలమానీకేసులో పకీరుగాడికి జేలు కాయమయేదాకా ఈడ కాపలా వుండాలనీ అంది చుక్క.

తిలుపులు చుక్కని దగ్గరకి తీసుకుని వీపుతట్టాడు. జుట్టు సరిచేశాడు. ఎర్రిమొకమా. మనకోసం పోలీసాళ్ళొత్తారే యెర్రిమొక వాని మొకంచూడు. అన్నాడు. అంటూనే చుక్క మొహం చూశాడు. ఎంత సక్కని మొకం. కళ్ళుబ్బిపోనాయిగాని, పాపం. యంతేడిశావో నాకోసం అన్నాడు.

సక్కెగా బాగుండాయి సరసాలు. కొత్తుంటే ఆడొచ్చి ఈపీసరే పెట్టుండేవోడే గందా అంది సావాలు నీరసంగానే నవ్వుతూ.

చుక్క పకపక నవ్వింది. బుద్దిపోనిచ్చుకున్నావుగా దప్పా. పకీరుగాడు; యములాడొచ్చినాసరే మావిలాగే కాయించుకు సరసాలాడుతూనే సచ్చిపోతాం. నియ్యల్లే నాకు జెరంరాదు ఆపదలొత్తే అంది.

అలాగే అలాగే ఊసులాడానికేవి. మద్దిపాల వతిసెడిపోకన్నా లెట్టినాళ్ళవకో. .. మూడ్రోరి, ఆడు మూడుగంట్ల కారుకి రాపోతే ఆ తరవాద్దానికి రాడని కరారేటి. కాపీనీల్లో కల్లునీల్లో దాగుతంటే కారు తప్పించుచ్చుగా అంది సావాలు.

తిలుపులు పట్టు దప్పినట్టయి తలెత్తిచూసింది చుక్క.

మళ్ళ వెర్రిమాపు పడిపోయింది.

ఆ! ఏవేటీ ఎలాగెలాగా అంటూ కొయ్యబారిపోయాడు తిలుపులు.


నీజిమ్మడు. యదవనోరూ నివ్వూనుఅంటూ లేవబోయింది చుక్క.

తిలుపులే చుక్కని పక్కకితోసేసి లేచి నిలబడ్డాడు.

అమాటా రైలే ఆ మాటా రైలే అటూ గబగబ గుడిశెవతలకి వెళ్ళిపోయాడు.

యాడకెల్లావ్ సామీ! అంటూ వెంట

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే



కేమిల్ బ్రాండ్ వాడండి

అది కల్తీకానిది..

ప్రశస్తమైన కాఫీ పౌడరు

Fresh, Fragrant & Delicious

ఆంధ్రా కాఫీ పౌడరు

ANDHRA Coffee

ఆంధ్రా కాఫీ యిండస్ట్రీ, గుంటూరు.

Quality is our Motto

దినదిన ప్రవర్ధమానమైనది

బ్రాంచీలు:- బ్రాడీపేట, బాపట్ల, నర్సరావుపేట, తెనాలి, విజయవాడ, నిడుబ్రోలు.

ఆంధ్రా కాఫీ ఇండస్ట్రీ

H. O. పట్నంబజారు - గుంటూరు-1



కరెంటు లేదని సినిమా ఆపేశాడు. పోనీ, ఫేన్లన్నా వేయకూడదటండీ! స్త గాలితగుల్ను!

—చిత్రం: చందనసోమయ్య, రాజమండ్రి.

ంది చుక్క.

వల్లొత్తా మల్లొత్తా అంటూ గబగబ వెళ్ళి
మాడు తలుపులు.

* * *

పొద్దు వాటారింది. ముత్యాలమ్మ గుడి
ర రావిచెట్టు కింద కూర్చున్నాడు తలు
ఎర్రగా తాగేసి.

నా సావిరంగ, రారా ఇయ్యాల నుప్వో
నో ఐస్లా పైస్లా తేలిపోవాల. పుచ్చరేగిరి
గాల. నయ్యాల. అని గొణుక్కుం
న్నాడు.

అరమైలు అసింటా అప్పుడే బస్సుదిగిన
ాశెట్టి పకీరు కూడా అదేమాట అన
న్నాడు కసిగా. దిగుతూనే ఎదర కెళ్ళి
లోపలికెళ్ళి కూర్చున్నాడు. బస్సు కది
, బస్సులోంచి ఒకేఒక ఇస్తోకు దిగింది.
సిని సోడానీల్లియ్యావో అన్నాడుపకీరు.
వాడు కాళీసోడా కాయపట్టుకు లోపలి
'నీళ్లు' నింపి ఇచ్చాడు.

పకీరు గడగడ తాగేసి, ఇంతకన్న ఘుట్టి
నీళ్లే ఇత్తే సరిపోయేదిగాయదవా అన్నాడు.
భుజంమీద తువ్వాలుతీసి తలపాగా చుట్టు
కున్నాడు. లుంగీ సరిచేసి బిగించి కట్టు
కున్నాడు.

ఈవల ఒకటే జట్కా వుంది. అందులో
ఇందాకటి ఇస్తోకులో రాణి కూర్చునివుంది.
రాజా బడ్డీ దగ్గరకొచ్చి సిగరెట్లు కొంటు
న్నాడు. పకీరు బండిదగ్గర కొచ్చి, దిగం
డమ్మా. ఈబండెల్లదు అన్నాడు.

బండిలో అమ్మాయి కంగారుపడి ఏవండీ
ఇటుచూడండి ఇతనేమిటో అంటున్నాడూ
అంది.

దిగమ్మ తల్లే అన్నాడు పకీరు వినుగ్గా.

రాజా విసురుగావచ్చాడు. ఎవ్రడానువ్వు
ఆడవాళ్ళని డబాయిస్తున్నావు బ్లడీ ఫూల్
అంటూ.

పకీరు వెనక్కి తిరుగుతూనే ఎడంచెయి
తిరిగేసి వెనక్కి విసిరాడు.

అమ్మో అని ఒక్క కేకపెట్టి చెయ్యి
చెంపని అదుముకున్నాడు రాజా. మళ్లీ
మాటాడలేదు. అలా చెంపని చెయ్యేసుకుని
గుడ్లప్పగించిమాటలేకుండా, జెజెమ్మలాఅరడు
గుల ఎత్తున ఉన్న పకీరు వేపు చూస్తువుండి
పోయాడు. అమ్మాయి మాట్లాడకుండా
బండిదిగిపోయి తనే పెట్టె కిందకి దించేసింది.
మరచెంబు తీసి చేతపట్టుకుని తిన్నగా భర్త
దగ్గరికి వచ్చేసింది. జబ్బ పట్టుకుని ఇలారండి
అని అసింటా చెట్టుదగ్గరకి లాక్కుపోయింది
అతను చెంపని చెయ్యి తియ్యలేదు. కన్నా
ర్పలేదు. పన్నెత్తి పలకలేదు. అలాగేచూస్తు
బొమ్మలాభార్యపక్క నచతికిలబడిపోయాడు.

పకీరుబండిలో కెక్కి కూర్చున్నాడు.
ఊళ్లోకి పోనీ అన్నాడు.

రోడు బావులేదు అన్నాడు బండివాడు.

పోనీ అన్నాడు పకీరు.

బండి కదిలింది. బండిలో అమ్మాయి
జోళ్ళుండి పోయాయి. ఇవతలకి విసిరేసు
బులోయ్ జోళ్ళొగ్గిసినావుఅన్నాడు పకీరు.

* * *

తూము మలుపుదగ్గరే నే జట్కా ఆపేశాడు
బండతను. బుడ్డోడికి జరంకాసిందని, ఇట్నుం
చిలా ఇంటికెళ్తానని బతిమాలి దింపేశాడు.
పకీర్ని.

పకీరు నవ్వాడు, ఎదవనాయాల. ఏవా
బద్దాలడావుగా. ఎంతబయ్యంరా!
కూడా వత్తే సాచ్చాలియ్యాలని గదా
బయ్యం. నాకు తెల్దేటి, అందుకే బండి
దోలుకు బతుకుతున్నావు. బీడీవోటిచ్చెల్లు
అన్నాడు.

* * *

రావిచెటు దగ్గిర బండకానుకుని కల్లకిలా
పడుకుని కాలుమీద ఏసుకుని పకీరి ధైర్యం
తో ఏడుపులాటి నవ్వుతో, పిచ్చిలాటి తెలి
వితో లొల్లాయిపదాలు పాడుతున్నాడు
తలుపులు గట్టిగా. పుచ్చపువ్వులా వెన్నెల
కాస్తోంది. బూతుపదాలు నాలుగువీధులూ
వినిపిస్తున్నా ఎవరూ ఈవలకొచ్చి వాణ్ణి
మందలించలేకపోయారు. కరణంగారు
సకుటుంబంగా సినీమాకెళ్ళిపోయారు ఎంగు
కేనా మంచిదని. ప్రసిడెంటుగారూ వారికి
తోడుగా వెళ్ళారు.

దళమునించి చవిద్దాకా వెన్నెలబంతు
లాడే పిల్లలు ఇళ్ళలోనే సరుకుపోయారు.
ఎక్కడా సందడిలేదు. అలికిడిలేదు. ఊరం
దరికీ ప్రాణం ఖంగారుగా వుంది. మనసు
గుబులుగా ఉంది. తెల్లారేలోగా ఓఘా
యిత్యం జరగడం ఖాయమని అందరికీ
అనిపిస్తోంది.

చుక్క రెండుమార్లొచ్చి తలుపుల్ని
బతిమాలింది కొంపకి రమ్మని.

నాసావిరంగా ఇయ్యాల అదో నేనో తేలి
పోవాల, అన్నాడు తలుపలు. రెండోసారం

(44 వ పేజి చూడండి)

# ★ సాక్షి ★

(42 - వ పేజీ తరువాయి)

వచ్చినపుడు మళ్ళీ వస్తే సిగపాయిదీసి తంతా నన్నాడు. మళ్ళీ ఏమనుకున్నాడో వెనక్కి పిలిచి అంతపనీ చేసి పొమ్మన్నాడు.

మునసబుగారు పెందలాడే భోంచేసి అరుగుమీద కూర్చున్నారు చుట్టముట్టించి ఆయనకి ప్రాణం కుతకుత ఉడికిపోతోంది. చూస్తూ చూస్తూ ఓ మనిషిని మరోడు ఖూనీ చేస్తువుంటే దిక్కుమాలినట్టు ఊరుకోడం ఆయనకి నచ్చలేదు. తను వయసు మీద వున్నప్పుడు, అనేకసార్లు ఇలా కలగజేసు కోకుండా ఉండగలిగాడు. ఈనాడువయసు తనమీది కెక్కి సత్తాతగ్గిన మీదట ఇలాంటి బుద్ధి పుడుతోంది. గట్టిగా ఒటిచరిస్తే మూణ్ణాళ్ళుమంచమెక్కాల్సినస్థితి తనది. మొన్న పొలేరుమీద నోరు చేసుకుంటేనే ఆయాసం వచ్చి ప్రాణం కడంటింది.

వొంటో ఓపికున్నవాడికి లేని బెడదలు వాకేల అనుకున్నాడు కాని సావిట్లో కెళ్ళబోతూ ఉండగా చుక్క తమ్ముడు ఎక్కణ్ణించో తుర్రునవచ్చి బాబుగోరూ పకీరు గోడుబండిదిగి వచ్చేత్తిన్నాడండి మామావని సంపేత్తాడు అనేసి పరుగెత్తాడు, ఆయన జవాబుకూడా వినకుండా.

మునసబుగారు ఓనిమిషం మేనువాల్చారు గాని ఉండబట్టలేక చివాల్నలేచి చేతికర్ర పట్టుకుని ఇవతలికొచ్చారు. ఆడవాళ్లు లోపల పనుల్లో వున్నారు. గుమ్మంలో ఓనిమిషం నిలబడి మళ్లీ ఆలోచించారు. చివరకి అడుగు ముందర కేసి నడకసాగించారు మెల్లిగా. పకీరు - తలుపులు కొంపకెళ్ళాలంటే ముత్యాలమ్మ గుడిమీదుగానేదారి. గుడికి ఎడమ వేపున పదిగజాల్లో అవతల వేపచెట్టుంది. అక్కడ లోగడ న్యూలుకని వేసిన పాక కూలి పోయి ఉంది. రెడ్డి రెండెడ్లబండి గుమ్మానికి అడ్డంగా ఉంది. మునసబుగారు నెమ్మదిగా వెళ్ళి చెట్టు మొదట్లో బండిచాటుచేసుకుని కుదురుగా నిలబడ్డారు.

*  *  *

తలుపులు నానా గోలాచేస్తున్నాడు. వెల్లకిలా పడుకుని వెకిలిగా నానా కూతలూ కూస్తున్నాడు, పాడుతున్నాడు. నక్కపిల్లి కర్రముక్క - మూరెడున్నది, దిళమైన దోటి పక్కన పెట్టుకున్నాడు. ఐదు నిమిషాల కోసారి రంగణ్ణితలుస్తున్నాడు. నాసావిరంగా. మళ్లీ ఈపదం విన్నావా. నిమ్మసెట్టూకూ నిచ్చేన్నేసి నిమ్మపళ్ళు కోయాబోతే నిమ్మముల్లే రొమ్మునంటేరా ఓరందక్కాడ తకడి దిందెకాడ కోడి పందెక్కాడ—

హఠాత్తుగా తలుపులుపాట ఆపేశాడు.

మునసబుగారి గుండెఝల్లుమంది. కొంచెం ముందుకు వంగి తొంగిచూశారు.

అల్లంత దూరాన యముడాడిలా పకీరు.

కాలిమీద కాలేసుకు విలాసంగా పడుకున్న తలుపులుకు కాలిసందులోంచి పకీరు విగ్రహం కనబడింది. భయంకరంగా కనబడింది. వాడు దర్జాగా ఏనుగులా వొస్తున్నాడు. పొగరుగా వస్తాదులావస్తున్నాడు. కోపంగా పాములా వస్తున్నాడు.

భయంకరంగా పకీరులా వస్తున్నాడు.

తలుపులు పాట ఆగిపోయింది. చూపు ఆగిపోయింది. కదలిక ఆగిపోయింది. ఓ క్షణం గుండె ఆగిపోయింది. హఠాత్తుగా ఒక్కసారిగా మళ్ళీ ఒళ్ళంతా వణకడం మొదలు పెట్టింది. రావిచెట్టుమీది కాకి కావుమనిఅరిచి టపటప రెక్కలు కొట్టుకుని వేపచెట్టు మీది కెగిరింది. ఎక్కడో కుక్కబోయుమని మొరిగింది. రెండుమూడు ఇళ్ళ కిటకీ తలుపు టపటపమన్నాయి. మునసబుగారు కదిలి అరవబోయారు. మాట రాలేదు. కాలు కదలలేదు. అలాగే స్తంభించిపోయారు.

తలుపులికి వొళ్ళంతా చెమట పోసేసి, బిగించుకుపోయిన శరీరం పట్టు సడలింది. పకీరు వచ్చేశాడన్న సంగతి పూర్తిగా బుర్రకెక్కింది. కెవ్వున అరవబోయాడు గాని అంతలో తిరిగి ఒళ్ళు బిగించుకుపోయింది. చేతులు నేలకివాలి పిడికిళ్లు బిగించుకుపోయాయి. గొంతు ఎవరో నొక్కుతున్నట్లయింది.

పకీరువచ్చి తలుపులు కెదురుగా కాళ్ళదగ్గర ఆగింది...క్షణంలో సగం పరకాయించి చూసి ముందుకు వంగింది. వెంట్రుకలతో దట్టంగా దిట్టంగా ఉన్న చెయ్యి ఒకటిముందుకు వచ్చి తలుపులు కమీజు కాలరు పట్టుకుంటోంది. తలుపు లేనా అంటోంది; గేదె కొమ్ములాంటి మీసాలూ, మీసాల్లాంటి కనుబొమలూ ఉన్న మొహం. ఇవన్నీ చూస్తే సాక్ష్యం ఇవ్వాల్సివస్తుందనీ మళ్ళీ ఈ రాక్షసుడు ఏం చేస్తాడోననీ దూరం ఆలోచించి చంద్రుడు మొహం మబ్బుచాటు చేసుకున్నాడు; సినిమా కెళ్ళిన కరణంగారిలా, తప్పుకున్న ముత్యాలులా, ఊరుకున్న ప్రెసిడెంటులా, మునసబులా.........

తలుపులు తొడుక్కున్న కరణంగారి కమీజు కాలర్ని పకీరు పిడికిలి బిగించి పట్టుకుంది. కొయ్యబారి నోరు తెరచి గుడ్లు తేలవేసి చూస్తున్న తలుపులు ఒక్కసారి బాబోయ్ అని పెద్దగావు కేక పెట్టాడు. అతనిలో అణిగిపోయిన మగసిరి తిరగబడి మేలుకుంది. భయం మొండితనమైపోయింది. ఒక్కసారి సర్వేంద్రియాలా చైతన్యం నిండిపోయి అన్నీ ఎగిరాయి. అతనిపక్కన నీరసంగా ఎండిన తోటకూర కాడలాపడున్న రెండుచేతులూ గుప్పిళ్ళలో గుమ్మతీసుకుని, ముందుకు వాలిన పకీరు మొహంలోకి కొట్టాయి. పకీరు పట్టవదిలి 'ఛా' అంటూ రెండు చేతులా మొహం మూసుకొని కళ్ళు వత్తుకోబోయాడు. విలాస ముద్రలో ఉన్న తలుపులు కాళ్లు రెండూ తెగిన స్ప్రింగులలా తన్నుకుని విడిపడ్డాయి; ముడుచుకుని ముంగకురికి పకీరును పొత్తికడుపుమీద తన్నాయి.

పకీరు వెనక్కి తూలి తమాయించుకుని పెద్దకేక వూరుమారు మోగే దాకా వేయబోయాడు గాని తలుపులు శరీరం మట్టగిడసలా తన్నుకుని బంతిలా పైకెగిరింది. తలుపులు తల పొట్టేలు మల్లె ముందుకు వంగింది. సన్నగా రివటలాఉండే తలుపులు తాలూకు శరీరం దాన్ని తీసుకువెళ్లి సరాసరి తూలి తమాయించుకోబోతున్న పకీరు పొటమీదకు గురిపెట్టికొట్టింది. బాణంలా వెళ్లి తగిలాడు తలుపులు.

పకీరు వెనక్కి పడుతూనే రెండుచేతులా తలుపులు జెబ్బలు పట్టుకున్నాడు. పడీపడగానే పక్కగా ఒరిగి, ఒక జెబ్బ వదిలి ఆచేతో తలుపులు రొమ్ముమీద గాఢంగా పొడిచాడు. తలుపులు కిక్కురుమన లేకపోయాడు గాని ఆ బాధలో అప్రయత్నంగా అతని అరచేతి కిందిభాగం పకీరు కింది పెదిమకు కొట్టుకుంది. పెదిమచితికి, హడావుడిగా పకీరు కుడిచేతిని ఒదార్పుకు పిలిచింది. ఎడమచెయ్యి అతని అనుమతి తీసుకోకుండానే, సగంలో వదిలేసిన కళ్ళను సేవచేయబోయింది.

ఈవిధంగా ఊపిరితీసుకోడానికి సదుపాయం సంపాదించిన తలుపులు, ఆ పని పూర్తికాగానే ఇంకో దొర్లు దొర్లి లేచి ఉట్లసంబరాలకి అలవాటైన ఒడుపుతో ఎగిరి శక్తికొద్దీ రెండు మడమలతోటీ పకీరు



ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు
మెసర్సు సీతారామాంజనేయ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.

ఎదురురొమ్ముమీదకి దిగాడు. పకీరుకి అక్షణం ఈశ్వరుడు గుర్తించిన జిజ్ఞాసకలిగితే, ఆయన రెండే చేతులిచ్చినందుకు తిట్టుకునేవాడు.

ఉన్న రెండిటికీ డ్యూటీ ఫిరాయించి తలుపులు కాళ్లు పట్టుకులాగ బోయేలోగా తలుపులు ఒకకాలుతో పకీరు గడ్డంమీద తన్ని తూలి ముందుకు పడిపోయాడు.

పకీరు కోలుకునేలోగా తలుపులుకు కర్ర అందితే బాగుణ్ణని చెట్టుచాటునించి చూస్తున్న మునసబుగారు చాలా ఆశపడ్డారుగాని ఆ సదుపాయాలు కనబడలేదు.

తలుపులు లేచికూర్చుని పక్కకి చూశాడు. పకీరు నోటివెంట ఎర్రటిరక్తం తెల్లటి వెన్నెలలో నల్లగా మిలమిల మెరుస్తూ చెంపమీదుగా నేలకి జారుతోంది.

అమాంతం తలుపులికి బలం ధైర్యం తొలిసారి ఆవేశించాయి. కూర్చున్న పళంగానే ముందుకు వంగి రెండు పిడికిళ్లూ బిగించి పకీరు రెండు చెంపలమీదా ముక్కుమీదా మూడుగుద్దులు గుద్దాడు. పకీరు తిరగబడి లేవబోయేవరకూ తలుపులు పైకిలేచి నేలమీద అనివున్న పకీరు కుడిచేతిమీద బలం కొద్దీ అడుగేసి తొక్కేశాడు.

బో బోయ్! అని పెద్ద కేక పెట్టాడు పకీరు. ఊరుమారుమోగిపోయింది. లోకంలో మంచివాళ్లూ, చెడ్డవాళ్లూ, బలవంతులూ బలహీనులూ. హింసాప్రియులూ అహింసాపరులూ ఎవరెవరన్న భేదాలకు అతీతమై అరిచినబాధఅది. చావుబతుకుల రెంటికీ ఐదు నిముషాలుగా సాగుతున్న ఆ భీకర సంగ్రామంలో చిన్న చిన్న మూల్గులు, నిట్టూర్పులూ తప్ప అంతవరకూ వినరాని తొలిపాలికేకఅది.

తలుపులు ఈసారి బలమంతా పూన్చిన పిడికిలితో వారి సారించినట్టు చెయ్యి వెనక్కిలాగి ఒక్క ఊపున పకీరు మెడ నరం మీద పోటుపొడిచాడు.

బోబోయ్ అని మరోపాలికేక వేసి గిలగిల తన్నుకున్నాడు పకీరు.

ఇంకో దెబ్బకి తలుపులు సన్నాహంచేస్తుండగా పకీరు పిడికిటపొదిగి బిగించిన బొటనవేలుతో అతని డొక్కలో, గాఢంగా పొడిచాడు.

అర్భకుడు తలుపులు, జాతరలో కోడిపెట్టలా తన్నుకుని లేచి చెట్టుదగ్గిరకి పరుగెత్తాడు. అక్కడ నక్కపిల్లి కర్ర ఉందన్న సంగతి అప్పుడు తట్టింది. కర్రతీసుకుని గిరుక్కున వెనక్కి తిరిగాడు తలుపులు.

ఆరడుగుల పకీరు గాయపడ్డ పులిలా తూంచి.చూచి వొడుపుగాఅడుగులేస్తున్నాడు తన వేపు.

పకీరుచేతిలో నాలుగంగుళాల బాకుంది.

ఎత్తినకర్ర ఎత్తినట్టే ఉంచి అట్టే నిలబడిపోయాడు తలుపులు.

దగ్గరకు వచ్చాడు పకీరు.

"ద్దొంగ——"

పకీరూ అని హఠాత్తుగా పెద్ద గర్జన వినబడింది.

ఝల్లుపడి కేక వేపు చూడబోయి ఇటు తిరిగేలోగా పకీరు ఎత్తిన తలుపులు కకవికలైని దెబ్బకొట్టాడు. చేవగలకర్రతో.

బోబోయ్ అని ముత్యం మూడోసారి కేక వేసి కూలిపోయాడు పకీరు.

తలుపులు తిరికగా కుడివేపు చూశాడు. అందాకా చెట్టుచాటున ఉన్న మునసబుగారు ఇవతలికివచ్చి వెన్నెలలో నిల్చున్నారు. చేతికర్ర పట్టుకుని గంభీరంగా.

తలుపులు మళ్ళీ ఇటు తిరిగి కళ్లు మూసుకుని కసిదీరా పకీరును బడితెతో బాదుతున్నాడు.

ఇక చాలు తలుపులూ అన్నారు మునసబుగారు....

* * *

పంచాయితీ ఆఫీసు అరుగుదగ్గిర జనం చాలామంది చేరారు. ఆఫీసువారి మూడు హరికేను దీపాలూ ధర్మవిజయంలా ఉజ్వలంగా ప్రకాశిస్తున్నాయి. పకీరు కాళ్లూ చేతులూ కట్టేసి అరుగుమీద పడేశారు. ముత్యాలు అతని గాయాలు నడిగి మంచినీళ్ళు పడుతున్నాడు. చుక్కపసుపుకుంకాలనీ, తలుపులు తాకతునూ మెచ్చుకుంటున్నారు ప్రేక్షకులు. చుక్క ఏర్నాడు తప్పకుండా అమ్మవారికి ఉపారా లెడతానంటోంది. తలుపులు నీరసంగా గోడకి జారబడి పడుకున్నాడు. మళ్ళీ జ్వరం వచ్చిందీ ఒంటిన తెలివిలేదు.

ఇంకోఘడియకి కారు అలికిడి వినబడింది. సందడి తగ్గి కొత్త గొంతుక వినబడడంతో మెల్లిగా కళ్ళు తెరిచాడు తలుపులు:

ఎదురుగా పోలీసులు. జనంఅంతా అమ్మయ్యఅంటున్నారు.

పకీర్ని మీరెలా వదిలేశారండీ అంటున్నారు. మునసబుగారు ఆశ్చర్యంగా.

'తలుపుల్ని పట్టుకోడానికి. చింతాలకూనీకేసులో వీడోపెడు హీరో. వాడూ వీడూకలిసేచంపుంటారు.వీడెలాగోపారిపోయి పైపెచ్చు కోరుకొచ్చి ప్రాసిక్యూషన్‌తరఫున పకీరుమీద సాక్ష్యం ఇచ్చి వచ్చాడు. వీడి ప్రతిభ ఈసంగతి మధ్యాన్నమే తెలిసింది. పకీరుముందరేచెబితే మేంనమ్మలేదు.అందుకని మేమొచ్చేలోగా పకీరు తొందరపడి మాతో చెప్పకుండావచ్చేశాడుఅన్నారుఇన్‌స్పెక్టరుగారు.

కాని వీడెంతనాటకం ఆడాడూ. మొగుణ్ణిగొట్టి మొగసాలెక్కినట్టు-వల్లెండి దొంగని దొంగే బట్టుకోవాలి. అన్నారు మునసబుగారు.

బావుంది ఇపుడు మీరంతాకలిసి వాళ్లని పట్టిచ్చారు మరి మీరంతా దొంగలేనా?

ఏమో దొరికాక ఒకొక్కడు ఒకొక్కరకం దొంగ...దొరికేదాకా ఒకొక్కడూ ఒకొక్కదొర అన్నారు. మునసబుగారు ★

# ★ వంచన ★

(27-వ పేజీ తరువాయి)

ఆ తరువాత ఒకటి రెండుసార్లు కమల దూరంగా బజారులో కనిపించింది. నేను మాట్లాడలేదు. క్షమాపణ చెప్పుకోవడం కూడా సిగ్గనిపించింది నాకు.

ఈ సంగతి ఇన్నాళ్లు తెలుసుకోలేకపోయినందుకు నామీదకన్న, తెలియచెప్పనందుకు కమలమీద నాకు చెప్పరానికోపం వచ్చింది. ఆమెను ఈనాటికీ నేను క్షమించలేదు.

మగవాడిని కేవలం వినోదంకోసం కాకపోతే అంత దగ్గరకు ఎందుకు రానివ్వాలి? ఎందుకు అంతగా కవ్వించాలి? తీరా దగ్గరకు వచ్చాక, కొలువడం పెట్టి, పదవేసి, ఏమి ఎరగనట్లు ఈ ఆటించడం ఏమిటి?

ఇదంతా ఆడవాళ్ళు తమ అతిశయాన్ని చూపించటానికి ఆడే నాటకం. దీనిలో మగవాడు ఒక చైనీస్ డాల్ అంతే!

అయితే అమ్మ——?

ఇవ్వాళ్టికీ నాన్నను తలుచుకొని, ఆ రోజులను తలుచుకొనికుమిలిపోవడం ఏమిటి? మరి, అమ్మ నామీద చూపే ప్రేమానురాగాలు? ఆవిడ నాకోసం చేసిన, చేస్తున్న త్యాగం?

ఇవన్నీ స్వార్థరహితంగానే స్త్రీలు చేస్తారంటే నేను నమ్మను. చివరకు అమ్మ అయినా సరే! అందుకే అమ్మ ప్రేమలో కూడా ఇవ్వాళ నేను స్వార్థాన్ని కొలుస్తున్నాను.

పార్వతీ, కమలా స్త్రీ జాతికి మేలు బంతులు. వాళ్ళు నన్ను దగాచేశారు. అందరు ఆడవాళ్ళూ ఈవిషయంలో ఒకటే!

అందుకే-ఆడవాళ్ళు మగవాళ్ళని ఆటవస్తువులుగా చూస్తారని, ఆడవాళ్ళకు స్వార్థం తప్ప మరేమీ అక్కరలేదని, వాళ్ళంటె నాకు అసహ్యం అని నమ్మాలని నేను దృఢంగా 'నిశ్చయించుకొన్నాను. అందుకే ప్రయత్నం చేస్తున్నాను——నన్ను నేను వంచనచేసుకొని అయినా సరే! ★